# వేలాల గట్టు మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

✤ ఎంపీ గడ్డం వంశీకృష్ణ



జైపూర్, జనవరి 03, ప్రభాతవార్త

జైపూర్ మండలంలోని వేలాల గట్టు మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. శనివారం వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని వేలాల సర్పంచ్ డేగ స్వప్ననగేష్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి వంశీ కృష్ణ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంపీ లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 4, జనవరి 2026




# ఆర్ఎంపి మాయాజాలం..




✶ వైద్యం వికటించి బాలిక మృతి

✶ అమాయక ప్రజలను మోసం చేసిన ఆర్ఎంపి అరెస్ట్



కాగజ్‌నగర్ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :

ఎలాంటి వైద్య అనుభవం లేకుండా అమాయక ప్రజలను మోసం చేసిన ఆర్ఎంపి వైద్యుడు బిక్షపతిని అరెస్ట్ చేసినట్లు శనివారం కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి పేర్కొన్నారు. సీఐ వివరాల ప్రకారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీకి చెందిన తన్నీరు బిక్షపతి స్థానిక మధు నర్సింగ్‌హోమ్‌లో చేసిన అనుభవంతో అమాయకులను మోసం చేసి అధిక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఎలాంటి అర్హత లేకున్న ప్రత్యేకంగా ఒక క్లినిక్ పెట్టుకొని 2010 సంవత్సరంలో కోయవాగులో స్నేహిత పేరిట ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. గతేడాది నవంబర్ 11న కోయవాగు గ్రామానికి చెందిన మాదరవేణి అక్షర అనే అమ్మాయికి కొన్ని రోజులుగా అధిక డోసులు గల ఇంజెక్షన్లతో చికిత్స చేశాడు. దీంతో అక్షర కిడ్నీలు చెడి పోయాయి. మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె డిసెంబర్ 29న మృతి చెందినట్లు వెల్లడించారు. మృతిరాలు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, ఎస్సై సందీప్ కుమార్‌లు కేసు నమోదు చేసి ఆర్ఎంపిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.

# రైతు సమస్యలపై గలమెత్తుతే అరెస్టులా..?



✦ కిసాన్ కాపాస్ యాప్ తొలగించాలి

✦ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

✦ తీవ్ర ఉద్రిక్తల నడుమ మాజీ మంత్రి అరెస్ట్



ఆదిలాబాద్, ప్రభాతవార్త

రైతు సమస్యలపై గలమెత్తుతే అక్రమ అరెస్టులు చేస్తారా...రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సి న బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై లేదా అని మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు. రైతులకు మద్దతుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం మిగతా 2లో..



# ఆదివాసీలు విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

★ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

బజార్‌హత్నూర్, జనవరి 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మారుమూల ఆదివాసి గ్రామాల ప్రజలు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని బజార్‌హత్నూర్ మిగతా 2లో..

# రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

● జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేపోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

● పాల్గొన్న ఎస్పి నితికాపంత్, ఏఎస్పీ చిత్తరంజన్

- ఆసిఫాబాద్, జనవరి 3, ప్రభాతవార్త

2లో..



# రైతు సమస్యలపై గలమెత్తుతే అరెస్టులా..?

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కోరుతూ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే, ఎంపీ ఇళ్ల ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు. దీంతో పోలీసులకు,బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ ఉద్రిక్తతలో పలువురికి గాయ్యాలయ్యాయి. ఈ నేపథ్యంలోమాజీమంత్రి అక్రమ అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రంగు మారిన సోయాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని... కిసాన్ కాపాస్ యాప్. తొలగించాలని పలు డిమాండ్లు చేశారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ శాంతి యుతంగా ధర్నా కార్యక్రమాని కొనసాగుతుంటే పోలీసులు వాగ్వేదానికి దిగుతూ అక్రమ అరెస్టులకు పాల్పడడం తగదన్నారు.. రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు... స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతులపై చిత్త శుద్ధి లేదని, రైతాంగం ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంపై ఆ పార్టీ ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని ఆరోపించారు.

## రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు భద్రత నిబంధనలను ప్రతీ ఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సబ్ జైలు, పోలీస్ స్టేషన్, కె.బి. చౌక్ మీదుగా బస్టాండ్ వరకు సాగి, తిరిగి కె.బి. చౌక్ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితికా పంత్, ఏఎస్పీ చిత్తరంజన్ పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను పోలీస్ శాఖ, రవాణా శాఖ, రెవెన్యూ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల భద్రత, రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజమల్లు, ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కాగజ్‌నగర్ టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్, ఆర్.ఐలు అంజన్న, విద్యాసాగర్, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ముందస్తు అరెస్టులు

బెల్లంపల్లి, జనవరి 03, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం రోజున రాత్రి నుంచి ఆటో డ్రైవర్లను హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రాకుండా అడ్డుకోవడం జరిగింది. బెల్లంపల్లిలో ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలన ఈ ఉద్యమాలు, మీరు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం మహిళా సోదరీమణులకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ టికెట్ వల్లనే కదా ఆటో డ్రైవర్లు ఉపాధి లేక, ఫైనాన్స్‌లు, కరెంటు బిల్లులు కట్టలేక, కుటుంబాన్ని పోషించుకో లేని పరిస్థితిలో కనీసం రోజుకు 300 రూపాయల కూడా సంపాదించలేని దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని, మనస్తాపానికి గురై ఇప్పటికి 160 మంది ఆటు కార్మికులు ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదంటే మా ఆటోలు కూడా ఆర్టీసీ తరహాలో ప్రభుత్వం విలీనం చేసుకోవాలి అరెస్టులతో ఆటో ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అక్రమ అరెస్టులు చేయిస్తే ఉద్యమం ఇంకా పెద్ద ఎత్తున సాగుతుంది అని మంచిర్యాల ఆటో యూనియన్ల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ తెలియజేశారు. అరెస్టు అయిన వారిలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌తో సహా బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్, చింతల సాయి, వినయ్ కొట్నాల, రవి కొప్పుల, సత్తయ్య పుప్పాల, హనుమంతు లింగంపల్లి, మహేందర్ ఉన్నారు.

# ఆదివాసీలు విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలం డెడ్ర గ్రామంలో శనివారం ఆదివాసీల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.డెడ్ర, కోలాంగూడ గ్రామాల్లో మొత్తం 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మాన్కాపూర్, గోసాయి, గిరిజాయి, ఇంద్రనగర్, బద్దు నాయక్ తండ, భూతాయి కె గ్రామాలకు చెందిన 200 మంది ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు. జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, డెంటల్ విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని ఆదిలాబాద్ కు చెందిన ప్రముఖ ప్రైవేటు వైద్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అభివృద్ధిని కోరుకునే వారు సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. అలాంటి వారి సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. గంజాయి నిర్మూలనలో జిల్లా పోలీసులు చేస్తున్న ప్రయత్నాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. గంజాయి అలవాటు ఉన్నవారికి డీ అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందిస్తామని చెప్పారు. గంజాయి సాగు వల్ల ప్రభుత్వ పథకాలు అందకుండా పోతాయని హెచ్చరించారు. ఆదివాసి యువత కోసం త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉద్యోగావకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. చదువుతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సాధించి గ్రామాల కీర్తిని పెంచాలని యువతకు పిలుపునిచ్చారు. డెడ్ర గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆదివాసి సంప్రదాయ డప్పు వాయిద్యాల మధ్య జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్పీ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురుస్వామి, ఎస్సైలు సంజయ్ కుమార్, శ్రీ సాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదిలాబాద్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్లు అభిజీత్, శిల్పా సందీప్, హేమలత, స్వాతి, సందీప్ రెడ్డి, సాయి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, డెడ్ర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, లింగు పటేల్ పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్షే

**- మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి**

మందమర్రి, జనవరి 03, ప్రభాతవార్త

డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా మందమర్రి సర్కిల్ పరిధిలో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసుల్లో పట్టుబడిన 35 మంది వాహనదారులకు శనివారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా, వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వాములుగా చేర్చారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు మోటార్ వాహన చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రెండోసారి మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని ఆర్టీఓకు సిఫార్సు చేస్తామని తెలిపారు. రక్తంలో ఆల్కహాల్ మోతాదును బట్టి న్యాయస్థానం ద్వారా జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై భుమేష్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, వాహనదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టాలిచ్చి యాజమాన్య హక్కు కల్పించాలి

**- ఏంసిపిఐ(యు) పార్టీ డిమాండ్**

బెల్లంపల్లి, జనవరి 03, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని ఇండ్లకు వెంటనే పట్టాలిచ్చి యాజమాన్య హక్కు కల్పించాలని కండ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 76 తీసుకువచ్చిందని 100 గజాలలోపు ఉన్న వారందరికీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాలి ఇచ్చిందని, 100 గజాల పైగా ఉన్న వారందరూ కూడా గజానికి కొంత డబ్బు చొప్పున బ్యాంకులలో చలాన్లు తీసి ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని చెప్పడంతో, బెల్లంపల్లి లోని ప్రజలంతా ఇన్నాళ్లకు మాకు పట్టాలు వస్తున్నాయని, మా ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్న ఆశతో అప్పులు చేసి మరి చలాన్లు కట్టి ఎమ్మార్వో కార్యాలయంలో అందజేశారని, ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వచ్చి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు కూడా బెల్లంపల్లి లోని ఇండ్లకు పట్టాలివ్వకపోవడం, వారికి యాజమాన్య హక్కు కల్పించక పోవడం చాలా బాధాకరమని, కుప్పలు తిప్పలుగా ఎమ్మార్వో కార్యాలయంలో చలాన్లు కట్టి దరఖాస్తులు మూలకు పడి ఉన్నాయని, వేల రూపాయలు కట్టి చలాన్లు తీసుకున్న వారందరి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, చలాన్లు చెల్లుతాయో చెల్లవో అనే బాధ ప్రజల్లో మొదలైందని, ఎన్నోసార్లు యంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం శూన్యమని, ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడం మొదటి కారణమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి బెల్లంపల్లి ప్రజల చిరకాలపు కోరికైనా బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని యాజమాన్య హక్కు కల్పించాలని యంసిపిఐ(యు) పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల ప్రజలందరిని కలుపుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) పార్టీ నాయకులు రాజశేఖర్, వంశీ శ్రీనివాస్, అంబాల రాజన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట గురుకులలో కాళేశ్వరం జోన్ జోనల్ కార్యాలయం ప్రారంభం

లక్షెట్టిపేట, జనవరి 03, ప్రభాతవార్త

లక్షెట్టిపేట గురుకుల విద్యాలయంలో కాళేశ్వరం జోన్ జోనల్ కార్యాలయాన్ని జోనల్ ఆఫీసర్ సిహెచ్. గిరిజ ప్రారంభించారు. జనవరి 6వ తారీకు లోగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ గవర్నమెంట్ సెక్టార్ బిల్డింగులలోకి మార్చవలసిందిగా వచ్చిన ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, నిన్నటి వరకు మంచిర్యాల లోని ప్రైవేట్ భవనములో కొనసాగిన కాళేశ్వరం జోన్, జోనల్ ఆఫీస్ లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయములో గల ప్రత్యేక భవనములోనికి మార్చబడినది. ఈ సందర్భంగా, శనివారం జోనల్ ఆఫీసర్ సిహెచ్ గిరిజ నూతన జోనల్ కార్యాలయమును రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రారంభించారు. ఈనాటి జోనల్ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ తో పాటు, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, ఆఫీసు సిబ్బంది నవీన్, ధర్మేందర్, లక్ష్ముమ్మ చారి, నాగరాజు, జ్యోతి, లక్షెట్టిపేట కళాశాల వైస్ ప్రిన్సిపల్ గీతాంజలి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ శిరీష, మంజుల, శ్రీలత, రజిత, సూపర్ ఇండెంట్ కుసుమ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సాయికుమార్, రేవతి మొదలైనవారు హాజరైనారు.

## ఘనంగా నోముల ఎల్లా గౌడ్ 6వ వర్ధంతి వేడుకలు

మందమర్రి, జనవరి 03, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని స్థానిక సింగరేణి మనోవికాస్ పాఠశాలలో నోముల ఎల్ల గౌడ్ వర్ధంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ముఖ్య అతిథిగా హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పండ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్‌లు మాట్లాడుతూ నోముల ఎల్లా గౌడ్ మందమర్రి పట్టణానికే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎల్లా గౌడ్ అంటే తెలియని వారు ఎవరూ లేరు అని మందమరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఓబీసీ సెల్ చైర్మన్‌గా రాష్ట్ర గీతా పారిశ్రామిక డైరెక్టర్‌గా లాంటి ఉన్నత పదవులు పొందడం జరిగిందని ఆయన చేపట్టిన ప్రతి పదవికి న్యాయం చేయడం జరిగిందని గుర్తుచేశారు. మందమర్రి పట్టణంలో కార్యకర్తలకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన కూడా నేను ఉన్న అంటూ ప్రతి ఒక్కరికి వారి సమస్యలు తీర్చడంలో ఎల్ల గౌడ్ ముందుండేవారని, ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లా గౌడ్ అంటే తెలియని వారు లేరని వారు గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, పుల్లూరి లక్ష్మణ్, బానోతు నీలయ్య బానోతునిలయ సట్ల రవి, గుడ్ల రమేష్ నెరువట్ల శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, గోగుల రాజయ్య మంకు రమేష్ మంద తిరుమల్, ఏటూరి సత్యనారాయణసుకురు ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు బండి శంకర్, రాకం సంతోష్, యూత్ నాయకులు సట్ల సంతోష్, మాయ తిరుపతి, ముదారపు శేఖర్, మహంత్ అర్జున్, రాయబారపు కిరణ్, సొతుకు ఉదయ్, వడ్లూరి సునీల్ కుమార్ జావీద్, వీరన్న, తుంగపిండి విజయ్, అందుగుల లక్ష్మణ్, కదలి శ్రీనివాస్, విజయ్, కందుల ఓదెలు, నెల్లి రాజలింగు, ఆకుల అంజి, పెంచాల రాజన్న, డాక్టర్ లింగన్న, క్రాంతి, సంతోష్, జగదీష్, అరుణ్, బలగం భద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ శక్తికి మార్గదర్శి... సావిత్రిబాయి పూలే

# ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పట్టణ కమిటీ సభ్యులు

**మందమర్రి, జనవరి 03, ప్రభాతవార్త**

మహిళా విద్యకు పునాదులు వేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే 195వ వర్ధంతిని మందమర్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ మాట్లాడుతూ, సమాజంలో మహిళలకు విద్య, సమాన హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గాన్ని అనుసరించి విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్, కార్యదర్శి పోలు సంపత్, గట్ల సారంగపాణి, సంతోషచారి, బండి శ్రీనివాస్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, జనవరి 03, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ హబ్ మహనీయుల విగ్రహాల వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుడిసెల శ్రీహరి ఆధ్వర్యంలో సావిత్రి బాయి 195వ జయంతి ఉత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు హాజరైన సందర్భంగా వారిని మహానుభావుల జ్ఞాపిక మరియు వారింసాహిత్యాని అందించి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాట్లాడుతు ఆధునిక భారత దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ, ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకి, రచయిత్రి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సావిత్రి బాయి మన మధ్య భౌతికంగా లేకపోయినా మనం ఆ మహా తల్లి సావిత్రి బాయి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళులు శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిసెల శ్రీహరి, రంగ ప్రశాంత్, సంకె రవి, జ్యోతగ్నుడిసెల చంద్ర మొగిలి, స్వామి, రవి రాజ్, రవి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామపంచాయతీ పరధిలో శనివారం భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలె జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని అధ్యక్షత వహించిన మాలగురిజాల గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామలత శ్రీకాంత్ మాట్లాడుతూ మనువాద అగ్రకుల అహంకారన్ని ఎదురించి పోరాటం చేసిన మహనీయురాలు, సమాజంలో స్త్రీల అభ్యుదయ అభివృద్ధి కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు అని వారి త్యాగాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం చైర్మన్ తొంగల మల్లేష్, మాజీ ఎంపీటీసీ యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు ముడిమడుగుల మహేందర్, అకెనపల్లి సర్పంచ్ సుధమళ్ళ వెంకటి, ఉపాధ్యాయులు గంగాధర్, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆశ వర్కర్ రాజేశ్వరి, ఎంపీడబ్ల్యూ సుమన్, తిరుపతి, భీమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



**మంచిర్యాల, జనవరి 3, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో శనివారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘ సంస్కర్త రచయిత్రి స్ఫూర్తి ప్రదాత శ్రీమతి సావిత్రి బాయి ఫూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు సావిత్రి బాయి ఫూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో జ్ఞానదీపాన్ని వెలిగించిన సావిత్రి బాయ్ ఫుల్ జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. స్త్రీల హక్కుల సాధన కోసం విశేష కృషి చేసిన గొప్ప త్యాగశీలి, క్రాంతి జ్యోతి మాత సావిత్రి బాయి ఫూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జుల్లా సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , బిసి సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జి రాజిరెడ్డి, ఏ రాజేశం, మహిళా సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వేమనపల్లి, జనవరి 03, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వేమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి. అశోక్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ఎం మాట్లాడుతూ అణచివేతకు గురైన వర్గాలకు, ముఖ్యంగా మహిళా విద్య కోసం సావిత్రిబాయి ఫూలే చేసిన కృషి చిరస్మరణీయం ఎన్నో అవమానాలను, అడ్డంకులను ఎదుర్కొని దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి, నేటి తరం మహిళల విద్యా వికాసానికి ఆమె పునాది వేశారని విద్యార్థులందరూ, ముఖ్యంగా బాలికలు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో బోధన చేస్తున్న జయం తి, లక్ష్మి మహిళా ఉపాధ్యాయునీలను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



వేడుకలలో చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

## మహిళా విద్యకు సావిత్రీబాయి పూలే మార్గదర్శి

**- శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్, ఎస్ఓటు జీఎం ఎన్. సత్యనారాయణ**

**నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త**

మహిళా విద్యకు సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్, ఎస్ఓటు జీఎం ఎన్. సత్యనారాయణ అన్నారు. మహిళా అభ్యుదయానికి, స్త్రీ విద్యకు అపార కృషి చేసిన సావిత్రీబాయి పూలే జయంతిని శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్, ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రీబాయి పూలే తొమ్మిదేళ్ల వయసులోనే వివాహమైనప్పటికీ, తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే సహకారంతో విద్యను అభ్యసించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆమె వేసిన పునాదుల వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఆలపించిన గీతాలు, సావిత్రీబాయి వేషధారణలో చిన్నారి శ్రీహిత సందేశం అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, సేవా ఉపాధ్యక్షురాలు అరుణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్స్ మేనేజర్ కె. వరలక్ష్మి, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు, బీసీ సంఘం ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్, ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు భారతరత్న అవార్డు ప్రకటించాలి

**- బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి**

**మంచిర్యాల, జనవరి 3, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి చౌరస్తాలో గల రామసుధా హోటల్లో సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా బీసీ మహిళా చైతన్య సదస్సు కార్యక్రమాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యద ర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా జిల్లాలో ఉన్న మహిళా సోదరీమణులు, విద్యార్థినిలను ఇంత చక్కటి సమావేశానికి రావటం చాలా గొప్ప విషయమని అన్నారు, సావిత్రిభాయి పూలే చేసిన త్యాగం వల్లే మనం ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని, అణగారిన వర్గాల, బహుజనులే కాకుండా అగ్రవర్ణాల్లోని మహిళల కోసం పోరాటం చేసి అందరూ చద వాలని, విద్య ద్వారా మాత్రమే సమాజంలోని అసమానత లు రూపు మాపుతాయని, విద్య సమాజంలోని అన్ని వర్గా ల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి అందరూ చదు వుకోవాలని చెప్పి ఎన్ని అవమానాలు వచ్చినా ఎదుర్కొని పోరాడి ముందుండి చదువులు చెప్పిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన మహోన్నతమైనా మహిళా మని, సంఘ సేవకురాలు, గొప్ప రచయిత్రి సావిత్రి భాయ్ ఫూలే అని అన్నారు, అంతే కాకుండా మంచిర్యాల జిల్లా కేంద్రంలో జ్యోతిరావు సావిత్రి భాయ్ ఫూలే దంపతుల విగ్రహాలు పెట్టాలని అన్నారు, అదేవిధంగా ప్రతి ఇంట్లో మహనీయుల ఫోటోలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మహిళా నాయకురాలు అందే మంగ, మాజీ కౌన్సిలర్ బండి పద్మ, బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్ర మోహన్ గౌడ్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ, బీసీ నాయకురాలు అరికెల హేమలత, న్యాయవాది గుండారం పద్మ, బీసీ నాయకులు కర్ణ శ్రీధర్, బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అకిరెడ్డి శంకర్, మహిళా అధ్యక్షురాలు ఎర్రం సువర్ణ, మహిళా నాయకురాలు పద్మ ఆకుతోట, వైద్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు






హెడ్‌లైట్‌ల వెలుగులో వెళుతున్న వాహదారులు



# దట్టమైన పొగమంచు



మందమర్రి, జనవరి 03, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శనివారం తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు అలుముకుంది. ఉదయం 9 గంటలు దాటుతున్నప్పటికీ సూర్యుడు కనిపించకపోవడంతో పట్టణం మొత్తం మబ్బుల్లో మునిగిపోయింది.పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, బస్టాండ్ పరిసరాలు పొగమంచుతో కప్పబడటంతో దృశ్యమానత గణనీయంగా తగ్గింది. చల్లని గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారినప్పటికీ, సాధారణ జనజీవనంపై ప్రభావం పడింది. పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. రహదారులపై అప్రమత్తత అవసరమని పలువురు వాహనదారులు తెలిపారు. దట్టమైన పొగమంచు కారణంగా ఉదయపు పనులు ఆలస్యమయ్యాయి. ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు తమ రోజువారీ కార్యక్రమాలను ప్రారంభించడంలో ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ ప్రాంతాల్లోనూ సందడి తగ్గి, పనులు కొంతసేపు స్తంభించినట్టయ్యాయి.మొత్తంగా మందమర్రి పట్టణం శనివారం ఉదయం పొగమంచు ముసుగులో మునిగి, చలి వాతావరణం మధ్య జనజీవనం మందగించిన దృశ్యం కనువిందు చేసింది. మందమర్రిలో అలుముకున్న ఒక మంచు వలన పట్టణం ఒక ఊటీ కాశ్మీర్ లాంటి వాతావరణం ప్రజలు అనుభవించారని పలుచోట్ల చర్చించుకుంటున్నారు.

నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త

నస్పూర్ పట్టణాన్ని శనివారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉదయం 7 గంటలు దాటినా రహదారులపై కనీసం ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు తమ వాహనాలకు హెడ్ లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. సాధారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఈ కోల్ బెల్ట్ ప్రాంతంలో, ఒక్కసారిగా ఊటీ, కొడైకెనాల్, కాశ్మీర్ వంటి పర్యాటక ప్రాంతాలను తలపించేలా వాతావరణం మారడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు.

### కార్మికులు, వాహనదారుల ఇబ్బందులు

శనివారం ఉదయం కురిసిన భారీ పొగమంచు కారణంగా జనజీవనం కొంత మేర అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా ఉదయం షిఫ్ట్ విధులకు హాజరయ్యే సింగరేణి కార్మికులు, పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులు స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు, మార్నింగ్ వాకర్స్ గమ్యస్థానాలకు చేరుకోవడానికి తంటాలు పడ్డారు. అయితే, అరుదుగా కనిపించే ఈ వాతావరణాన్ని చూసి కొంతమంది యువత, స్థానికులు సెల్ఫీలు తీసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు.

### ఆందోళన కలిగిస్తున్న గాలి నాణ్యత

మరోవైపు, ఈ పొగమంచు వెనుక పర్యావరణ ముప్పు పొంచి ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గాలి నాణ్యత సూచీ ఆన్‌లైన్‌లో పూర్ ఉన్నట్లు చూపించడం చర్చనీయాంశమైంది. తరచూ దేశ రాజధాని ఢిల్లీలో కనిపించే కాలుష్య వాతావరణం ఇక్కడ కూడా ప్రతిబింబిస్తోందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న మానవ జీవన విధానం, పెరుగుతున్న వాతావరణ కాలుష్యమే ఇందుకు ప్రధాన కారణమని వారు విశ్లేషిస్తున్నారు.

### పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ప్రస్తుత పరిస్థితులపై పర్యావరణవేత్తలు స్పందిస్తూ.. పర్యావరణ వినాశనం వల్ల భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అడవుల పెంపకం, కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పిలుపునిచ్చారు.

రామకృష్ణాపూర్, జనవరి 03, ప్రభాతవార్త

శనివారం ఉదయం పట్టణంలో దట్టమైన పొగ మంచు కమ్ముయడంతో ప్రజలు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. మునుపెన్నాడు లేని విధంగా వాతావరణంలో పెను మార్పు సంభవించి పొగ మంచు వ్యాపించడం, ఎదురుగా ఉన్నా మనుషులు, వాహనాలు కనబడకపోవడంతో, విధులకు హాజరయ్యే కార్మికులు, ఇతర వాహనాదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి కొనసాగడంతో జనజీవనం స్తంభించినట్లు అయింది. దేశ రాజధాని ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో మంచు కురిసినట్లుగా మన ప్రాంతంలో మంచు కురిసిందని సంబరమశ్చర్యం వ్యక్తం చేస్తూ యువత సెల్ ఫోన్‌లలో పొగ మంచు దృశ్యాలను బంధించారు. మరో వారం రోజుల వరకు ఇదే పరిస్థితి నెలకొందని వాతావరణ నిపుణులు తెలిపారు.

## సిసిసి నస్పూర్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎం. ప్రశాంత్ బాధ్యతల స్వీకరణ

- శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం: నూతన ఎస్‌హెచ్‌ఓ

నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త




సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై ఎం. ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సీసీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు సిసిసి నస్పూర్ ఎస్‌హెచ్‌ఓగా కొనసాగిన యు. ఉపేందర్ రావు రామగుండం టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. వాహనదారులు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్‌హెచ్‌ఓ సూచించారు. ప్రస్తుత తరుణంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, స్టేషన్ సిబ్బంది నూతన ఎస్‌హెచ్‌ఓకు సాదర స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు.




మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ నరసింహా స్వామి

## ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన

నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త

నస్పూర్ పట్టణంలోని రామ్ నగర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు (సీతారాంపల్లి శాఖ) ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నరసింహ స్వామి ఖాతాదారులకు పలు ప్రభుత్వ బీమా పథకాలు, డిజిటల్ లావాదేవీల భద్రతపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో 1870 ఏళ్ల వారు ఏడాదికి రూ.20 చెల్లిస్తే, ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం సంభవించినా రూ.2 లక్షల బీమా అందుతుందని, జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 1850 ఏళ్ల వారు ఏడాదికి రూ.436 చెల్లించడం ద్వారా రూ. 2 లక్షల జీవిత బీమా లభిస్తుందని, అటల్ పెన్షన్ యోజన పథకంలో 1840 ఏళ్ల లోపు వారు చేరితే, 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.1000 నుండి రూ.5000 వరకు పెన్షన్ పొందవచ్చని, చందాదారుడి మరణానంతరం భార్యకు, ఆ తర్వాత పిల్లలకు కూడా ఆర్థిక వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. బ్యాంకు ఏటీఎం కార్డు కలిగి ఉన్నవారికి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు చెప్పకూడదని మేనేజర్ సూచించారు. అపరిచిత ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని కోరారు. అనంతరం రమేష్ కల్చరల్ అసోసియేషన్ కళాకారులు పాటలు, మ్యాజిక్ షో ద్వారా బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సుధ, పరిమళ, సునీత, అంజయ్య, సత్తన్న, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల

లక్షెట్టిపేట, జనవరి 03, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలంలోని రంగపేట గ్రామంలో మేదరి గ్రామ సంఘం ఆధ్వర్యంలో జన్నారంలో ఈనెల 11 రోజున మా మేదరి కుల దైవమైన కంకాలమ్మ జాతర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ జాతరకు గాను కులాలకు మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు వచ్చి కంకాలమ్మ ఆశీస్సులు పొందాలని కోరుచున్నాము. ఈకార్యక్రమంలో మేదరి కుల సంఘం అధ్యక్షులు కోడిజుట్టు స్వామి, కార్యదర్శి కోడిజుట్టు లచ్చన్న, చెర్ల బక్కన్న, మామిడిపల్లి అంకయ్య, చెర్ల నర్సయ్య, పిల్లి కిష్టయ్య, కోడిజుట్టు మల్లేష్, కోడిజుట్టు బుమయ్య, మామిడిపల్లి సారయ్య, చుక్కన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కళాకారుడు హనుమాండ్ల మధుకర్‌కు గద్దర్ అవార్డు

బెల్లంపల్లి, జనవరి 03, ప్రభాతవార్త

మోక్షిత డాన్స్ అకాడమీ, సేవాసమితి ఆధ్వర్యంలో జనవరి 1 తేదీ గురువారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో న్యూ ఇయర్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన మోక్షిత డాన్స్ అకాడమీ, సేవాసమితి ఆధ్వర్యములో ప్రజా యుద్ధ నౌక గద్దర్ మెమోరియల్ అవార్డును బెల్లంపల్లి పట్టణానికి చెందిన సీనియర్ కళాకారులు హనుమాండ్ల మధుకర్ కు గద్దర్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సుహాసిని శెట్టి, విజేత హాస్పిటల్ డాక్టర్ విద్యాసాగర్, ధూం ధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, టూరిజం సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, దరువు ఎల్లన్న, ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు అన్నోజు వెంకటేశం, మోక్షిత డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ దొంగ్రి సంతోష్ పాల్గొన్నారు.





## బీజేపీ మండల అధ్యక్షుడిగా ఏట రవికుమార్

**వేమనపల్లి, జనవరి 3, ప్రభాతవార్త**

బీజేపీ మండల అధ్యక్షుడిగా ఏట రవికుమార్ నియమితులయ్యారు. చెన్నూరు పట్టణంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శనివారం నియమించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీజేపీ మండల అధ్యక్షులు ఏట మధుకర్ కుమారుడు అయిన ఏట రవికుమార్‌ని బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడి పని చేస్తానన్నారు. బేజేపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సుల శిక్షకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి, జనవరి 03, ప్రభాతవార్త**

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో మహిళలకు ఉచిత వృత్తి విద్య కోర్సుల శిక్షణ ఇచ్చేందుకు అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, పేపర్ జ్యూట్ బ్యాగుల తయారీ, స్పోకెన్ ఇంగ్లిస్, కంప్యూటర్ కోర్సులను ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. కావున కనీసం పదవతరగతి విద్యార్హత, సంబంధిత వృత్తి శిక్షణలో నైపుణ్యం, అనుభవం ఉన్న వారు అర్హులు. పూర్తి చేసిన దరఖాస్తులను గోలేటి లోని జిఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్‌లో ఈ నెల 7వ తేదీ లోపు అందజేయాలని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, పేపర్ జ్యూట్ బ్యాగుల తయారీ, స్పోకెన్ ఇంగ్లిస్ కోర్సుల పట్ల శిక్షణ కేవలం మహిళలకు ఇవ్వనుండగా, కంప్యూటర్ కోర్సుల శిక్షణ యువతి, యువకులకు ఇవ్వనున్నారు. స్వయం ఉపాది కోసం వృత్తి కోర్సులు నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న మహిళలు, యువతి, యువకులు దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పర్సనల్ డిపార్ట్మెంట్ లో అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9951214116 నంబరును సంప్రదించ గలరని ప్రకటనలో తెలియజేశారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

### భక్తులతో కళకళలాడిన దేవస్థానం

**మందమర్రి, జనవరి 03, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణం ఊరు రామకృష్ణాపూర్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం సాయంత్రం కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణోత్సవం వైభవోపేతంగా సాగి భక్తులకు కన్నుల విందుగా నిలిచింది. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలతో మార్మోగుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# భక్తి పారవశ్యంలో వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణ

**జైపూర్, జనవరి 03, ప్రభాతవార్త**

భక్తి పారవశ్యంలో వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణ జరిగిందని, వేలాల సర్పంచ్ డేగ స్వప్న-నగేష్ అన్నారు. శనివారం వేలాల గట్టు మల్లన్న స్వామి గిరి ప్రదక్షిణలో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొని మల్లన్న స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఎం.పి గడ్డం వంశీ కృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డిలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గట్టు మల్లన్న ఆలయ ప్రాంగణంలో, పరిసరాలలో అభివృద్ధితో పాటు, మౌళిక వసతుల కల్పనకు ఎంపి లాడ్స్ నిధులు కేటాయిస్తానని ఎం.పి వంశీ కృష్ణ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఆలయ అభివృద్ధికి పాటు పాడాలని ఎంపి సూచించినట్లు తెలిపారు. గిరి ప్రదక్షిణ అనంతరం ఏర్పాటు చేసిన అన్నధానం కార్యక్రమంలో ఎంపి, కలెక్టర్‌లు పాల్గొని భక్తులకు వడ్డించి, భక్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి భోజనం చేసినట్టు తెలిపారు. చెన్నూర్ ఎం.ఎల్.ఏ, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, కాక రాజకీయ వారసుడు పెద్ద పల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణల సారథ్యంలో వేలాల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ రమేష్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డి.ఈ విద్యా సాగర్, డిప్యూటీ తహాశీల్దార్ సంతోష్, వేలాల ఉప సర్పంచ్ సుందిళ్ల రాజ లింగు, పంచాయతీ సెక్రటరీ రాకేష్, వేలాల గ్రామ పాలక వర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఎంపి గడ్డం వంశీ కృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్‌లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



## ప్రాజెక్టు వర్క్‌తో ప్రతిభ చూపిన మాంటిస్సోరి విద్యార్థులు

### - గణిత దినోత్సవ సంబరాలలో విద్యార్థులు

**మందమర్రి, జనవరి 3, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం గణిత దినోత్సవ సంబరాలలో భాగంగా, విద్యార్థులలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకొచ్చే ప్రయత్నాన్ని పాఠశాల కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుజాత విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్‌లను అప్పగించారు. ఈ ప్రాజెక్టు వర్క్‌లో వారి వారి నైపుణ్యాలకు దీటుగా ప్రాజెక్టులను తయారుచేసి ప్రతి ఒక్కరి మన్ననలు విద్యార్థులు అందుకున్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసి వారు రూపొందించిన ప్రాజెక్టులు అద్భుతంగా తీర్చిదిద్దారు. వాటి యొక్క విధానం, పనితీరు తదితర వివరణను కూడా ఇస్తూ అందరిలో గుర్తింపును తెచ్చుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వారికి పరిచయం చేసే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించామని, గణిత దినోత్సవ సంబరాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ వంతుగా తమ ప్రతిభను కనబరిచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు ఇదే రీతిన చదువుపై దృష్టి పెట్టి అత్యున్నత స్థానాలను చేరుకోవాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొలువు సాధించిన ఉద్యోగులకు సన్మానం

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

సింగరేణిలో పనిచేస్తూ పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువు సాధించిన ఒప్పంద ఉద్యోగులను గోలేటి జిఎం కార్యాలయంలో శనివారం బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ భాస్కర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గోలేటి సింగరేణి డిస్పెన్సరీలో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్న మేదరి ప్రియాంక, చాపిడి యాదవ్‌లు ఇటీవలే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన పరీక్షలో ల్యాబ్ టెక్నీషియన్ లుగా ఎంపికయ్యారన్నారు. ఓవైపు ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తూ సాయంత్రం, సెలవు రోజుల్లో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రతి నిరుద్యోగ యువత సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టు జిఎం రాజమల్లు, పర్సనల్ హెచ్ఓడి ఎం శ్రీనివాస్, బిపిఎ ఓసి2 మేనేజర్ మహేష్, ఎస్టేట్ అధికారి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కొలువులు సాధించిన ఒప్పంద ఉద్యోగులను సన్మానిస్తున్న జీఎం విజయభాస్కర్ రెడ్డి

## గ్రామంలోని త్రాగునీటి సమస్య తీర్చిన గుంనూర్ బి సర్పంచ్ ఆత్రం శేషు

**లింగాపూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

లింగాపూర్ మండలంలోని గుంనూర్ గ్రామంలో, దాదాపు రెండు సంవత్సరాలనుంచి త్రాగునీటి కష్టాలు ఉండడం గమనించిన సర్పంచ్, సొంత డబ్బులతో ప్రజల నీటి కష్టాన్ని తీర్చాలని గ్రామానికి త్రాగునీటిని అందించరు. ప్రజలకు ఎలాంటి త్రాగు నీటి సమస్యలు ఉండకూడదని త్రాగడానికి నీరు ఉంటేనే గ్రామలో కష్టాలు పోతాయనే భావనతో తన వంతుగా తన సొంత డబ్బులతో బోర్ వెల్ రిపేర్ చేయించి నీటి సౌకర్యం కల్పించి ప్రజలకు సేవలందించరు. గ్రామ ప్రజలు సర్పంచ్ అత్రం శేషు నారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ దంపతులకు శాలువాలతో సన్మానం

**ఉట్నూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

మండలంలోని లింగోజితండా గ్రామపంచాయతి సర్పంచ్ మాయ జాదవ్, ఉప సర్పంచ్ హరి నాయక్ జాదవ్ లను శనివారం ప్రభత్వ పాలి టెక్నీకల్ కళాశాల లాల్ టెకిడి సిబ్బంది లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ యాకుబ్, వైస్ ప్రిన్సిపాల్ రాములు, అనిల్,ఆడేళ్ల సిబ్బందిలు ఉన్నారు.



సన్మానిస్తున్న ప్రభుత్వ పాలి టెక్నీకల్ కళాశాల సిబ్బంది



బోర్‌వెల్ పంపును రిపేరు చేయించి పరిశీలిస్తున్న సర్పంచ్



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కలెక్టర్



అంగన్వాడి టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

# మహిళలకు ఆదర్శం.. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### * మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త**

భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఉట్నూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

మండలంలోని లింగోజితండా గ్రామంలోని న్యూ న్నలదా పాఠశాలతో పాటు తదితర పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలుఅర్పించారు. శనివారం ఉపాధ్యాయులు వసంత్ రావు, చంద్రకాంత్ లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లా నేగావ్ గ్రామంలో 1831 జనవరి 03న జన్మించారు. 1847 లో తన భర్త జ్యోతీరావ్ ఫులే తో కలిసి బాలికల కోసం మహారాష్ట్ర లోని పూణె జిల్లాలో దేశంలోనే తొలి సారిగా బాలికల పాఠశాలను స్థాపించి బాలికల విద్య కోసం కృషి చేశారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా చరిత్ర పుటల్లో ఎక్కారు. ఒక కవయిత్రిగా స్త్రీపురుషుల సమాన హక్కుల కోసం పోరాటం ప్రారంభించారు. కులమతాలకు అతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు అని చెపుతు అందురు చదవాలి అందరూ సమానంగా బతకాలని ఆమె అన్నారు. ఆమె భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫులే సతీమణి. కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. అమె 1897మార్చి 10 న మరణించారని అన్నారు. మహిళలు సావిత్రి బాయి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల విద్యకు సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తి

### - సత్యమేవ జయతే ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ శివప్రసాద్

**తిర్యాణి, జనవరి 03, ప్రభాతవార్త:**

మహిళల విద్యాభివృద్ధికి శతాబ్దాల క్రితమే పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అడుగులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సత్యమేవ జయతే ఫౌండేషన్ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి మూలమట్టం శివప్రసాద్ అన్నారు. తిర్యాని మండలంలో సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకపు గూడా, పెర్కపల్లి అంగన్వాడి సెంటర్ల టీచర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 3న జరుపుకునే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తితోనే ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. సావిత్రిబాయి ఫూలే చూపిన మార్గం మహిళలకు విద్య ద్వారా స్వావలంబన సాధంచే అవకాశం కల్పించిందని, సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే దిశగా నడిపించిందన్నారు. నేటి మహిళలు ఉపాధ్యాయులుగా మారి యువతకు ఆదర్శంగా నిలుస్తూ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త రంగు అరుణ్ కుమార్, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

**కౌటాల, జనవరి 03, ప్రభాతవార్త:**

కౌటాల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి, మహిళా విద్యా పితామహి సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ముత్యంపేట గ్రామంలో సావిత్రిబాయి పులే జయంతి సందర్బంగా గ్రామంలో భారి ర్యాలీ నిర్వహించి జై జ్యోతి జై క్రాంతి అనే నినాదాలతో గ్రామంలోని అన్ని వీధులు మారు మ్రోగాయి. మండల కేంద్రంలో పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ నక్క శంకర్, బీఆర్ఎస్ నాయకులు, బీజేపీ మండల అధ్యక్షులు కుంచాల విజయ్, అలాగే కాంగ్రేస్ పార్టి కార్యాలయంలో మార్కెట్ కమీటీ చైర్మెన్ సిద్దల దేవయ్య, మాజీ జెడ్పి చైర్మెన్ గణపతి, నాయకులు జానకి రావు, గట్టయ్య, శంకర్, భాస్కర్, తదితరులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం చేసిన సేవలను కొనియాడారు. బాలికల విద్య కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులై స్వయం శక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కెరమెరి, జనవరి 3, ప్రభాతవార్త :**

నేటి యువత సావిత్రిబాయి ఫూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు అన్నారు. శనివారం కెరమెరి మండల కేంద్రంలో మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామజిక ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి ఫూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాలీ సంక్షేమ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంఈవో ఆడే ప్రకాష్, మాలీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కోట్రంగే తిరుపతి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు ఉత్తమ్, మునీర్, నిషార్, సాగర్, వినేష్, నారాయణ, సాకారం, నగేష్, సోనేరావు, దేవేందర్, పెందోర్ శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్, పలు సంఘాల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాలీ సంక్షేమ సంఘం యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని బాపూనగర్ లో అరిగెల నివాసంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. మొదటగా ఆమె చిత్ర పటానికి భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు, మాజీ ఎంపీపీ, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు తన భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువని, ఆయన ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు సుంకరి పెంటయ్య, నాయకులు మాటూరి జయరాజ్, దీపక్ రావ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. లుంబిని దీక్ష భూమిలో ఆసిఫాబాద్ బుద్ధ విహార్ లోని లుంబిని దీక్ష భూమిలో సావిత్రిబాయి పూలె 195వ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా త్రిశరణ్ పంచాశీల్ బుద్ధ వందనం చేశారు. అనంతరం కమిటీ నాయకులు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలె భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలని, ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తియని, సమాజంలోని రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమ కారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు హోక్టుజీ దుర్గే, కమిటీ ప్రధానకార్యదర్శి సుధాకర్ దుర్గే, దీక్ష భూమి అధ్యక్షులు తుకారాం దుర్గే, జై భీం సేన కమిటీ అధ్యక్ష, ఉపాధ్యాక్షులు వినోద్ జాడే, పెంటయ్య చంద్రి, దుర్గే స్టిరింగ్ కమిటీ అధ్యక్షులు యస్వంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఆనంద్‌రావు



నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు



## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలధారులు

**నస్పూర్, జనవరి 03, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు మాలధారులు శనివారం కేరళకు పయనమయ్యారు. అచల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాములు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. శోభాయాత్రలో స్వాములు చేసిన స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో కాలనీ పురవీధులు మారుమోగాయి. కఠినమైన దీక్షను పూర్తి చేసుకున్న మాలధారులు మణికంఠుని దర్శనం కోసం ఉత్సాహంగా బయలుదేరారు. కార్యక్రమంలో అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్లు శివకుమార్, వీరభద్రస్వామి, ఉపాధ్యక్షులు మధు, పడాల లింగయ్య, కోశాధికారి సదానందం అలాగే నవీన్, శ్రావణ్, కళ్యాణ్ బన్నీ, ప్రసాద్, రమేష్, శివ, సతీష్, కొండల్ రెడ్డి, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న విద్యార్థులకు జిల్లా సంక్షేమ అధికారి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ సంక్షేమ అధికారి చండి రజినీకాంత్ తో కలిసిహాస్టల్ పరిసరాలు, భోజనశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని బోధించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు

## స్వర్గీయ నిర్మల వెంకట శివ దుర్గంబ జ్ఞాపకార్థం దుప్పట్ల వితరణ

**మంచిర్యాల, జనవరి 03, ప్రభాతవార్త**

శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డు లక్ష్మీ నగర్ రోడ్డు నెంబర్ నాలుగులో నివసిస్తున్న మాజీ ఆర్మీ సోల్జర్ సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ఆయుర్వేద డాక్టర్గా ప్రజలకు విశేష సేవలు అందించిన డీఎస్సీ బోసు ధర్మపత్ని స్వర్గీయ నిర్మల వెంకట శివ దుర్గంబ జ్ఞాపకార్థం లక్ష్మీ నగర్లోని నిరుపేద మహిళలకు చలి తీవ్రత దృశ్య బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, కాలనీ పెద్దలు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్ముుుుమ్మణ్, మామిడాల సత్యనారాయణ, అడిచర్ల రాజేశం, బల్ల రాజయ్య, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, బాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ఉద్యమంలో సిపిఐ పోరాటాలు చారిత్రాత్మకం

### - సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శంకర్




సిపిఐ ప్రచారజాత కు జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్



అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలకై సిపిఐ పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాల్లో చారిత్రాత్మకమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ అన్నారు. సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా చేపట్టిన సిపిఐ ప్రచార జాతను శనివారం జెండా ఊపి ఆయన ప్రారంభించారు. స్థానిక భగత్ సింగ్ భవన్ లో అమరవీరుల స్థూపానికి పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 9 వరకు మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ప్రచారం జాత కొనసాగుతుందన్నారు. ఖమ్మంలో 18న 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభ ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. స్వాతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజం, భూ సంస్కారణాలు అమలు కోసం, పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై. బానిసత్వానికి. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. 18న ఖమ్మం వేదికగా జరిగే బహిరంగ సభకు 40 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ మిట్టపల్లి వెంకటస్వామి. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ. సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు చిప్ప నరసయ్య, బయ్య మొగిలి, కామెర మల్లయ్య, నరాల ప్రహ్లాద్, భీమేష్, సాయికుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ చొరవతో రోడ్డు పనులు

**పెంచికల్‌పేట్, జనవరి 3, ప్రభాతవార్త :**

మురళీగూడ కమ్మర్గం ప్రధాన రహదారి మారమ్మత్తు పనులు ఎమ్మెల్సీ దండే విఠల్ చొరవతో శనివారం మురళీగూడ సర్పంచ్ వేంకటేష్, కమ్మర్గం సర్పంచ్ సులోచన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సముద్రాల రాజన్న కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీ సహకారంతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధునయ్య, కామెర ప్రభాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**సిర్పూర్ (టి), జనవరి 3 ప్రభాతవార్త:**

సిర్పూర్ (టి) మండలంలోని పారిగామ గ్రామానికి చెందిన జునగరి కాళిదాస్ శనివారం రోజున భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షుడు అస్లాంబిన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అస్లాంబిన్ అబ్దుల్లా ఉపాధ్యక్షుడు పనస లక్ష్మణ్ రవివర్మ మోతిరామ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**బెజ్జూర్, జనవరి 3, ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండలంలోని మూగవెల్లి గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ కొడప లక్ష్మి ్ర శంకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు ఎంపీడీఓకు సర్పంచ్ పూలమాలవేసి, చాలు మాత్రం సత్కరించారు. కొత్తగా ఇండ్లు మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని అలాగే ఇదివరకు ప్రారంభించి ఉన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి ఎప్పటికప్పుడు బిల్లు చెల్లిస్తామని అన్నారు. ఇట్టి సమావేశంలో గ్రామ కార్యదర్శి రాజేశ్వర్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.




ఎన్నికైన వారిని సన్మానించిన సభ్యులు

## టీపీఈఓ ఎస్ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం వంజిరి రైతు వేదికలో శనివారం టీపీఈఓ ఎస్ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సిడం. రాము, జిల్లా అధ్యక్షులుగా జాడి వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీగా కోట రవికుమార్, ట్రెజరర్ గా ముడిమడుగులతో పాటు జిల్లా సంఘం 18 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని శాలువా, పూలమూలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ యు. శంకర్, రాంచందర్, తిరుపతి, శ్రీధర్, జిల్లా మాజీ అధ్యక్షులు శోభన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గొప్పవి

## - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్‌రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ ఉన్నతి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని అన్నారు. తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు.

అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బాలికలు పాఠశాలను మానివేయకుండా ఉండేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. బాల్యవివాహాలని నిర్మూలించేలా ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాలికల అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షి ంచారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ గోడ ప్రతులను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. టిజిఆర్ఎస్ జెసి సోఫీనగర్ విద్యార్థిని శ్రీజ తాను గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించారు. విద్యార్థి ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఇటీవలి కేజీబీవీ నిర్మల్ విద్యార్థిని నక్షత్ర అంతర్జాతీయ ఆస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అవడంతో, విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, బిసి సంఘ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ను అందరు ఆదర్శంగా తీసుకోవాలని తాండూర్ జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు దుర్గం శ్రీనివాస్ అన్నారు. పాఠశాల ఆవరణలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన కులవివక్ష, సతి సహగమనం, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు వంటి దురాచారాలపై పోరాటం చేసిన మహనీయురాలని కొనియాడారు. మహిళ ఉపాధ్యాయులు సరోజ, లత మాట్లాడుతూ సావిత్రిబాయి దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి, భర్త జ్యోతి బాపురావు పూలే ప్రోత్సాహంతో బాలికలు, మహిళల అభ్యుదయం కోసం ఎంతో పోరాటం చేశారన్నారు. తమ పాఠశాలలో బాలికలకు నాణ్యమైన విద్య, కంప్యూటర్, కరాటే తదితర రంగాలలో శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. బాలుర కంటే బాలికలే బాలికలే అన్ని రంగాలలో ముందుంటున్నరన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యవతి, మహేశ్వరి, రామన్న, సత్యనారాయణ, అజ్జిమొద్దీన్, రమేష్ వెంకటస్వామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్ పేట్, జనవరి 3, ప్రభాతవార్త :**

సమాజంలో అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి మహిళా విద్యకు బాటలు వేసిన ఆధునిక భారత మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం మండల కేంద్రంతో పాటు గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహిళల కోసం తొలి పాఠశాల స్థాపించి, వారి హక్కుల కోసం జీవితాంతం పోరాడిన సావిత్రిబాయి పూలే సేవలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ ౖనారాయణ, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లా మంగాతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహిస్తూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఎన్నో కట్టుబాట్లు ఉండి ఎలాంటి సౌకర్యం లేని ఆ రోజులలో ఆత్మస్థైర్యంతో ముందుకు వచ్చి ఎన్నో పాఠశాలలు, గ్రంథాలయాలు నెలకొల్పి బాలికా విద్యను ప్రోత్సహించారని, సావిత్రిబాయి పూలే ఆశయాలు ఆదర్శనీయమని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, బాలిక విద్యకు అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన 10 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు వైరగడె మారుతి, వెనుకబడిన తరగతుల యువజన సంఘం ప్రతినిధి ఆవిడపు ప్రణయ్ కుమార్, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బెజ్జూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదే అశోక్ ఆధ్వర్యంలో మాలి సంఘం నాయకులు జ్యోతిబాపూలే దంపతులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాలి సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరించారు. వారు విద్యాభివృద్ధికి, అనగారిన, అణచి వేయబడ్డ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

**సిర్పూర్ (టి), జనవరి 3 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటిఎఫ్) సిర్పూర్ (టి) మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో గల ఏ. హెచ్. ఎస్. గర్ల్స్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే గారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మధ్యాహ్న భోజన సమయాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే గారి జీవిత చరిత్ర, ఆమె చేసిన సేవలు, మహిళా విద్య అభివృద్ధికి ఆమె చేసిన విశిష్ట కృషిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షుడు డి. హరీష్ విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన తొలి గురువుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా బాలికల విద్య కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యలో, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు సమాజ మార్పుకు కీలక పాత్ర పోషిస్తారని, ముఖ్యంగా బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.

**దిలావర్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంగ్వి, కంజర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మోడల్ వేసి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన నివాళులు అందించారు. అనంతరం సావిత్రిబాయి పూలే వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్లకాడ్స్‌తో ఆమె చరిత్రను వివరించారు. బాలికల చదువు కోసం ఎన్నో అవమానాలు భరించి విద్యను నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలని కొనియాడారు. నేటి సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యత పొందినదని కావున ప్రతి ఒక్క విద్యార్థిని చదువుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినిలకు ఆత్మ రక్షణ క్రమశిక్షణ వంటి విషయాలపై ప్రతిరోజు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు అధ్యాపకులకు సన్మానాలు చేశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

**నిర్మల్‌రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**

సిర్గాపూర్‌లోని ప్లేయర్ హై స్కూల్‌లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులు ప్రదర్శించారు. వేడుకల్లో విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రదర్శించారు. సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, విద్యార్థులు చేసిన గేయ, నృత్య, ఉపన్యాస పలు కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ కెవి నరసింహారెడ్డి అంకుర్, ప్రిన్సిపల్ సుష్మా, ఉ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







ఎల్లపల్లి గ్రామ పంచాయతీలో..








కార్యవర్గ సభ్యులకు సన్మానం చేసున్న వాసవి క్లబ్ సభ్యులు

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

**ఆసిఫాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపికను ఆ క్లబ్ అంతర్జాతీయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని స్థానిక వాసవి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ బహుళ ఉపాధ్యక్షుడు ఏకిరాల శ్రీనివాస్, చార్టర్ ప్రెసిడెంట్ గంధం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. 2026 సంవత్సరానికి గాను ఆసిఫాబాద్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా మర్యాల ఉదయబాబు, ప్రధాన కార్యదర్శిగా బాల శ్రీనివాస్, కోశాధికారిగా కలకుంట్ల శ్రీధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం వారిని శాలువా కప్పి సన్మానించారు. క్లబ్ సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో నిరుపేదలకు అందించే సేవలను విస్తృతం చేసి ఆసిఫాబాద్ వాసవి క్లబ్ ను అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు చిలివేరి వెంకటేశ్వర్, జిల్లా ఉపాధ్యకుడు గుండా బాలేష్, వాసవి ఆలయం కమిటీ అధ్యక్షుడు రావుల శంకర్, మాజీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్క కృష్ణమూర్తి, సభ్యులు గుండా ప్రమోద్, దిలీప్, వేణుగోపాల్, మురళి, రవీందర్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**సారంగాపూర్, జనవరి 03, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జామ్ సాంఘిక గురుకుల పాఠశాలలో విద్యార్థినిలచేత సావిత్రిబాయి పూలే వేషధారణలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంగీత మాట్లాడుతూ సావిత్రి పూలేబాయి ఆ రోజుల్లో స్త్రీలకు విద్య అనేది అవసరం లేదు అని అన్ని వర్గాలలో ఉన్న పురుషులు అనేవారు. జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పినారు. సావిత్రి బాయి విద్యను అందరికి బోధించాలని 1848లో మొదటి బాలికా పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి విద్యను బోధించింది. ఆమె మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సంకల్పంతో సాధికారిక సాధించాలనేది ఆమె లక్ష్యం అందుకే ఆమె జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయుల సేవలకు కలెక్టర్ ఘన గౌరవం

**చింతలమానేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త:**

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఎంపికైన 10 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా విద్యాశాఖాధికారి దీపక్ తివారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతలమానేపల్లి మండలం నందికొండ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు ఉనిల కోబ్రాగడే ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులను సన్మానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త**

తాండూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ శనివారం రాత్రి తాండూర్ లోని ఎండి ఇసా, అతని సోదరుల వాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతపం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఎంపీ శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఇసా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని నేతలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు ముదిమడుగుల సురేష్, సార్ల తిరుపతి, చందనాల రవి కుమార్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు మాసాడి తిరుపతి, సుందిళ్ల భూమయ్య, గోవర్ధన్, విష్ణు కళ్యాణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ



అంగన్వాడి భవనానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ దీపక్

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**సిరికొండ, జనవరి 3, ప్రభాతవార్త:**

సిరికొండ మండలం తుమ్మల్‌పాడ్ గ్రామంలో అంగన్వాడి భవనానికి సర్పంచ్ దీపక్, కాంగ్రెస్ నాయకులు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంతోనే దేశం అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం మధుసూదన్

## బడికి సర్పంచుల సహకారం అందించాలి

**- హెచ్ఎం మధుసూదన్**

**దిలావర్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ అన్నారు. శనివారం దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ తక్కల రమణారెడ్డి, టెంబారేని సర్పంచ్ నిమ్మల నిర్మల శ్రీధర్ రెడ్డి, సమందపల్లి సర్పంచ్ జంగం రాధిక మధు, ఉప సర్పంచ్‌లు బి ముత్యం, ఏ ప్రశాంత్‌లను ఘనంగా సన్మానించారు. ఈ గ్రామంలో బడి పునాదులు బలంగా ఉంటాయో ఆ గ్రామం విద్యతో నిండుగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. 4 గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుంటారని, పాఠశాలకు అన్ని సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్లను కోరారు. దీనికి గ్రామ సర్పంచులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ఉన్నారు.



అయ్యప్ప స్వాములకు అల్పాహారం వడ్డిస్తున్న యూసుఫ్ ఖాన్

## మతసామరస్యాన్ని చాటిన ముస్లిం యువకుడు

**దిలావర్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

దిలావర్‌పూర్ మండలం సమందర్ పల్లె గ్రామ మైనార్టీ యువకుడు యూసుఫ్ ఖాన్ శనివారం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటాడు. అయ్యప్ప స్వాములకు ఆయన స్వయంగా దగ్గరుండి అల్పాహారం వడ్డించాడు. హిందూముస్లిం భాయి భాయి అనే పదానికి ప్రతీకగా నిలిచినా యూసుఫ్ వలువురికి ఆదర్శప్రాయుడని గ్రామస్తులు అభినందించారు. కుల, మతాలను పక్కనపెట్టి తమకు అల్పాహారం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన సర్పంచ్ అక్షర

**దిలావర్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం కిడ్స్ ఫౌండేషన్, కమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత శిబిరాన్ని సర్పంచ్ పాల్దే అక్షర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఉచితంగా ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు కోరారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుఖేష్, వార్డు మెంబర్లు అనిల్, భూమేష్, హరుణ్ నాయకులు అనిల్, భనే రవి, యువకులు పవన్, నంద రాకేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదన కోసం చదువుకోవద్దు

## - శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి

**ఉట్నూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

సంపాదన కోసమే చదువుకునేవాళ్ళు చాలామంది ఉన్నారని, జ్ఞానం కోసం మరింత నేర్చుకోవాలన్న తపన కోసం చదువుకోవాలని శ్రీ శ్రీ త్రిదండి దేవనాద రామానుజ జీయర్ స్వామి అన్నారు శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు ను పట్టణంలోని సన్షైన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఉట్నూర్ పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ మతాలు వేరైనా భావం ఒకటేనని దారులు వేరైనా గమ్యం ఒకటేనన్న విషయాన్ని గమనించి సర్వ ఆదరణ స్వీయ ఆరాధన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశ ప్రయోజనాల కోసం దేశ భవిష్యత్తు కోసం దేశ శక్తి కోసం విద్యార్థులు ఒక్కటై ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు ఇక్కడ చదువుకొని వేరే దేశాల్లో ఉద్యోగాలు సంపాదించి స్థిరపడడం కంటే మనదేశంలో చదివి మన దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్మ వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు గుగ్లావత్ శ్రీరామ్ నాయక్,విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రామిని నాగన్న, సఫా బెతుల్ మాల్ నిర్వాహకులు రిజ్వాన్ మోలానా,ట్రాస్మా ప్రతినిధులు షేక్ షబ్బీర్,గొర్రెల నాగన్న,బొల్లిగన్నె రాజేశ్వర్, సాడిగే రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జీయర్ స్వామి



గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్

## గ్రామ అభివృద్ధి దిశగా ముందుకు వెళతాం

**ఉట్నూర్, జనవరి 3,ప్రభాత వార్త :**

ఉట్నూర్ గ్రామపంచాయతి లో ఉన్న సమస్యలను దశల వారిగా పరిష్కారం చేస్తామని సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ అన్నారు.శనివారం పాత ఉట్నూర్ వాడాలో తిరిగి ప్రజలకు అడిగి సమస్యలను తెలుసుకున్నారు. నీటి, త్రాగు నీరు, మురికి కాలువలు, చెత్తల లాంటి సమస్యలు ఉంటే నేరుగా నాకు సంప్రదించలన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలకు గురి పదే అవసరం లేదని అన్నారు.



శాలువాలతో సన్మానించిన మానిగూడ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

## ఐటీడీఏ పి ఓ ని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మానిగూడ సర్పంచ్, ఉప సర్పంచ్

**ఉట్నూర్, జనవరి 3,ప్రభాత వార్త :**

ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జైనూర్ మండల మానిగూడ గ్రామపంచాయతి సర్పంచ్ జన బాయి గణపత్ జాదవ్, ఉప సర్పంచ్ ఆత్రం భీమ్ రావు, లద్దు. అనంతరం సమస్యతో కూడిన వినతిపత్రంను పి ఓ ని అందించారు. శనివారం సర్పంచ్ జనబాయి గణపత్ మాట్లాడుతూ పీవీ టీ జీ కొలం లకు ఇందిరమ్మ ఇల్లు, జనమన, రోడ్డు, మురికి కాలువలు, గ్రామంలో మినరల్ వాటర్ లను మంజూరు చేసి కొలం ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించి మాట్లాడిన పిఓ. తప్పకుండ సమస్యలు పరిష్కారం అయ్యే విదంగా చూస్తామన్నారు.

## యుటిఎఫ్ 2026 డైరీ ఆవిష్కరణ

**పెంచికల్‌పేట్, జనవరి 3, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ అధ్యాపక దర్శిని వాల్ స్టిక్కర్లను ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కొయ్యడ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయ సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వ జీవోలు, విద్య సంబంధిత కీలక సమాచారం సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు కిషోర్, మల్లన్న, సతీష్, గణేష్ పాల్గొన్నారు.



ఎస్సై చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు



పూజలు చేస్తున్న ఆత్రం సుగుణక్క

## సంప్రదాయబద్ధంగా ఖాందేవుడి పూజ

**నార్నూర్, జనవరి 03, ప్రభాతవార్త:**

ఆదివాసీ తొడసం వంశీయుల ఆరాధ్యదైవం నార్నూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీశ్రీశ్రీ ఖందేవుడికి ఆదివాసీ సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. పూజలకు ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నార్నూర్ సర్పంచ్ బాణోత్ కావేరి గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తొడసం వంశీయుల ఆడపడుచు నువ్వుల నూనె తాగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలని అన్నారు. ఖాందేవుడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రూప్‌దేవ్ పటేల్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, డాక్టర్ చందు, జిల్లా సార్ మెడి దుర్గ పటేల్, ఎంపీడీవో పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దేవరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగోరావు, షేక్ దాది అలీ, సామాజిక కార్యకర్త శేఖర్ సార్, సర్పంచ్ సంఘం మండల మాజీ అధ్యక్షులు రూప్ దేవ్, మాజీ జడ్పీటీసీ బ్రీజులాల్, తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపిటిసీ పరమేశ్వర్, రాథోడ్ దత్తరం, బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి ప్రణీత బాణోత్, రాథోడ్ దేవిక బాయి, మడవి రూప్ దేవ్, గోవింద్, ఏఎంసి డైరెక్టర్ జాదవ్ కైలాస్, అర్క గోవింద్, సంతోష్ మానే, జాకరుల్ల ఖాన్,షేక్ దస్తగిరి, రాజు నాయక్,జాకీర్, సోంజి, సచిన్, శ్రావణ్, అరవింద్, సురేష్, దశరథ్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితులను ఆడుకోవాలి

**నార్నూర్, జనవరి 03, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళిత ప్రజలను ఆదుకోవాలని అన్నాభావు సాటే కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, దళిత రత్న నర్సింగ్ మోరే కలెక్టర్‌ను కోరారు. శనివారం కలెక్టరెట్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని ఏజెన్సీ దళిత రైతులకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనకబడిన దళితులకు రైతు ధీమా కల్పిస్తుందని అన్నారు. కలిసిన వారిలో రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం నిరంజన్, దళిత నాయకులు ఈరోలే మారుతీ, గొప్లే న్యాను, ప్రకాష్ ఈరోలే, మానే రాం, మానే న్యానోబా, గాయక్వాడ్ నాందేవ్, దయానంద్, సాగర్, మానే దశరథ్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు సన్మానిస్తున్న నాయకులు

## ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న నాగమణి

**లింగాపూర్, జనవరి 3, ప్రభాతవార్త :**



మండలంలోని గుంనూర్ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయు రాలు, కొట్నాక నాగమణి అనే ఉపాధ్యాయు రాలికి మహిళా విద్య సదకురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని ఉత్తమ ఉపాధ్యాయి నిలకు ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయినీలుగా అవార్డు ప్రధానం చేశారు,ఇందులో ఒక్కొక్క జిల్లా నుండి అయిదుగురుని ఎంపిక చేసుకొని మన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి లింగాపూర్ మండలానికి చెందిన గుమ్మనూరు పాఠశాలకు చెందిన నాగమణి ఉపాధ్యాయురాలికి అవార్డు ప్రధానం చేశారు. ఈ ఉత్తమ మహిళా టీచర్ అవార్డు అందుకోవడం నాకు గర్వకారణం గా ఉందని నాగమణి తెలిపారు. మా ఉపాధ్యాయురాలు అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని గుంనూర్ గ్రామస్తులు సంతోష వ్యక్తం చేశారు.



జిఎం విజయభాస్కర్ రెడ్డిని కలిసిన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు

## గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

### - జిఎంను కలిసిన నూతన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తాండూర్, జనవరి 3, ప్రభాతవార్త :**

మండలంలోని సింగరేణి ప్రభావిత గ్రామపంచాయతీ లోని సమస్యను పరిష్కరించాలని మాదారం, నర్సాపూర్, కొత్తపల్లి నూతన సర్పంచులు లక్ష్మీ మ్నారాయణ, మడావి ప్రభాత్రావు, ఆకుల వెంకటేశం కోరారు. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డిని శనివారం గోలేటిలోని ఆయన చాంబర్లో సర్పంచులు, కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం జీఎంతో బెల్లంపల్లి ఏరియా పరిధిలోని ప్రభావిత గ్రామాల సమస్యలపై చర్చించారు. మండలంలోని కొత్తపల్లి, మాదారం నర్సాపూర్ గ్రామాల అభివృద్ధికి సింగరేని తరపున సహాయ సహకారాలు అందించాలన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేలా చొరవ తీసుకోవాలని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు దీనికి జిఎం విజయభాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, ఐఎన్టిసి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, ఉపసర్పంచ్లు సూరం దామోదర్ రెడ్డి, మడావి పర్వతిరావు, కాపర్తి సుభాష్, తదితరులు ఉన్నారు.